జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 6 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 7



## ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జలగం నగర్ – కాల్వొడ్డు మధ్య వున్న మున్నేరు వంతెన వద్ద నీటి ఉధృతి ప్రవహించడం ద్వారా తాత్కాలికంగా నిర్మించిన చప్టలు దెబ్బ తినదంతో వాహనాలు, ప్రయాణికులు ప్రమాదాల భారీన పడకుండా పాత మున్నేరు వంతెన పై ద్విచక్ర వాహనాలను తిరిగి తాత్కాలికంగా పునరుద్ధరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ట్రాఫిక్ పోలీసులకు ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గతంలో పడిన భారీ వర్షాలతో మున్నేరు వద్ద నీటి ఉధృతి ప్రవహించడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు,ట్రాఫిక్ అంతరాయం,వాహనాలు,ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మున్నేరు ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు ముందస్తు పలు సూచనలు చేశారు.



# యువత చేతిలో మొబైల్... భవిష్యత్తు అంధకరమైనా?

2 లో..

- చదువులను పక్కనపెట్టి సెల్ ఫోన్ కు బానిస అవుతున్న యువత
- మంచిని వదిలి చెడు అలవాటు వైపు మొగ్గు
- తల్లిదండ్రులను మందలిస్తే ఆవేశపూరిత నిర్ణయాలు
- చిన్న వయసు నుంచే మొబైల్ పై పెరుగుతున్న మక్కువ
- సాంకేతికతను సద్వినియోగం చేసుకోకపోతే భవిష్యత్తుపై ప్రభావం...

నేటి ఆధునిక యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో విడదీయరాని భాగంగా మారింది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో సమాచారం ప్రపంచ అరచేతిలో వచ్చిన అదే సాంకేతిక యువతకు తప్పదారి పట్టిస్తుందనే ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. చిన్నారుల నుంచి యువత వరకు ఎక్కువ సమయం సెల్ ఫోన్లు లకే కేటాయిస్తున్నారు. చదువులు క్రీడలు, కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయాన్ని మొబైల్ స్క్రీన్ ఆక్రమిస్తుంది.

● పాలేరు ఆర్సీ, ప్రజాజ్యోతి

## ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులతో సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులతో బుధవారం హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్ట రాగమయిదయానంద్, ఖమ్మం డీసీసీ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో త్వరలో ఖాళీ కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ,గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై విస్తృతంగా చర్చించారు.పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రులు సంబంధిత ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరిస్తున్న నేపథ్యంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశావహుల వివరాలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పేర్లను పీసీసీకి పంపించాలని సమావేశంలో నిర్ణయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆశావహుల వివరాలు,ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన వారి వివరాలను పీసీసీకి పంపాలని నిర్ణయం.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు.నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ రూం సీల్ ను,సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్నడ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని,భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలి

### జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



- ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలి
- ఖమ్మం నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను

**ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు,అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉ పాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను

మిగతా 2 లో...

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలి




(మొదటి పేజీ తరువాయి...)

సాధించాలని ప్రోత్సహించారు.విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్స్ ప్రతి విద్యార్థికి అన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని అన్నారు. సమయాన్నీ వృదా చేయకుండా ఉన్న సమయాన్నీ వినియోగించుకుంటూ చదువుతో పాటు క్రీడలలో శ్రద్ధ కనబర్చి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు,విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నాగులవంచ గ్రామంలో ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో కాంక్రీట్ పనులకు శ్రీకారం



**చింతకాని ఆగస్టు 05 ప్రజాజ్యోతి :** గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో గ్రామస్తులు, అఖిలపక్ష నాయకుల సహకారంతో సుమారు రూ.1.50 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాంక్రీట్ పనులను ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా శివాలయం పూజారి దాములూరి వెంకటేశ్వర శర్మ గారు ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించచరు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలస్యం వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,నాయకులు వంకాయలపాటి గొపాలరావు,దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చా మంగపతి రావు, సిరిసాని రమణప్రసాద్ ,పడిశాల మైసయ్య, ఏటుకూరి శిరీష -రవి, మరియు ,వార్డు మెంబర్లు గువ్వల వీరదాసు,కంభం సునీత-శేషయ్య, చెట్టిపోగు నరేష్,గంధం ఇందిరా- కృష్ణ ,అనగాని జనకి-శ్రీను, బాల కుమార్,అన్నెపొగు రవి,మగం వెంకటేశ్వర్లు,గురజాల జయకుమార్,ఎస్.కె. రజియా బేగం -నాగుల్ మీరా మరియు నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, ,మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జి ఆలస్యం బసవయ్య,ఆలస్యం పెద్ద బ్రహ్మం, వంకాయలపాటి సత్యం, అంబాల వెంకన్న,సిలివేరు సైదులు, సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి రౌతు అప్పారావు, కందరబోయిన కొండలు, నాయకులు ఆలస్యం రవి,తటుకూరి వెంకట నరసయ్య,ఎరదేశి గోపాలరావు, వంకాయలపాటి రమణ, మునుకుంట్ల లాలు,మాగం పుల్లయ్య,వంకాయలపాటి వెంకన్న,ముప్పిడి వెంకన్న,గౌర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు ఇమ్మడి కాశయ్య,ఆలస్యం శంకర్,రామిరెడ్డి, చిర్ర లింగబాబు,తోట శేషయ్య,ఏసు గోపయ్య రొయ్యల వెంకటనరసయ్య,మరికంటి విమోచనరావు,తురక హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.



# యువత చేతిలో మొబైల్...
# భవిష్యత్తు అంధకరమైనా?

- చదువులను పక్కనపెట్టి సెల్ ఫోన్ కు బానిస అవుతున్న యువత
- మంచిని వదిలి చెడు అలవాటు వైపు మొగ్గు
- తల్లిదండ్రులను మందలిస్తే ఆవేశపూరిత నిర్ణయాలు
- చిన్న వయసు నుంచే మొబైల్ పై పెరుగుతున్న మక్కువ
- సాంకేతికతను సద్వినియోగం చేసుకోకపోతే భవిష్యత్తుపై ప్రభావం...

**నేటి ఆధునిక యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో విడదీయరాని భాగంగా మారింది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో సమాచారం ప్రపంచ అరచేతిలో వచ్చిన అదే సాంకేతిక యువతకు తప్పదారి పట్టిస్తుందనే ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. చిన్నారుల నుంచి యువత వరకు ఎక్కువ సమయం సెల్ ఫోన్లు లకే కేటాయిస్తున్నారు. చదువులు క్రీడలు, కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయాన్ని మొబైల్ స్క్రీన్ ఆక్రమిస్తుంది.**

● పాలేరు ఆర్సీ, ప్రజాజ్యోతి

సోషల్ మీడియా ఆన్లైన్ గేమ్స్ షార్ట్ వీడియోలపై యువత ఎక్కువగా ఆసక్తి చూపుతుంది. దీంతో చదువుపై ఏకాగ్రత తగ్గుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. రాత్రివేళ కూడా మొబైల్ వాడటం పెరగటంతో నిద్రలేమి సమయంలో ఎదురవుతున్నాయి. అది అనారోగ్యం పైన ప్రతికూల ప్రభావం చూపుతుంది. కంటి సమస్య తలనొప్పి ఒత్తిడి వంటి సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు సూచిస్తున్నారు.

### ♦ వ్యసనంగా సెల్ ఫోన్ వినియోగం

సెల్ ఫోన్ లేకపోతే ఉండలేని పరిస్థితి కొందరు యువత చేరుకుంటున్నారు. దీని నిబంధనలు నిపుణులు డిజిటల్ వ్యసనంగా అభివర్ణిస్తున్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు మొబైల్ ఇవ్వటం అలవాటుగా మారింది. ఏడుస్తూ ఫోను, తినిపించాలంటే ఫోన్ అనే పరిస్థితి కనిపిస్తుంది .ఈ అలవాటు క్రమంగా వారి వ్యక్తిత్వ



వికాసం పై ప్రభావం చూపుతుంది. పుస్తకాలు చదివి అలవాటు తగ్గిపోతుంది .ఆట స్థలాలు వెలవెలబోతున్నాయి. స్నేహితులతో ప్రత్యక్షంగా కలిసే సందర్భాలు కూడా తగ్గుతున్నాయి. పర్సనల్ ప్రపంచానికి యువత పరిమితం అవుతుంది .పాఠశాలలో మొబైల్ వినియోగంపై నియంత్రణ ఉండాలను కోరుతున్నారు.

### ♦ నైపుణ్యాల అభివృద్ధి కోసం వినియోగిస్తే ఫలితాలు

సాంకేతిక పూర్తిగా దూరం చేయడంలో సాధ్యం కాకపోయినా దాన్ని సద్వినియోగం చేసుకోవటం నేర్పాల్సిన బాధ్యత అందరిదని చెప్తున్నారు. విద్య కోసం నైపుణ్యాల అభివృద్ధి కోసం మొబైల్ ఉపయోగిస్తే పది మంది మంచి ఫలితాలు సాధ్యం సాధించవచ్చును పేర్కొంటున్నారు. అయితే వినోదం పేరుతో గంటల తరబడి ఫోన్లో గడపడం ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. సమతుల్య జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు .సాంకేత పరిజ్ఞానం మనిషి అభివృద్ధికి ఉపయోగపడాలని కానీ జీవితాన్ని నియంత్రించే స్థాయికి చేరకూడదని హెచ్చరిస్తున్నారు. మొబైల్ ఒక్క సాధన మాత్రమే జీవితమే కాదని యువత గుర్తించాలని సూచిస్తున్నారు .సమయాన్ని సక్రమంగా వినియోగిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు . సాంకేతికతను సద్వినియోగం చేస్తే విజయం సాధ్యమనని , దుర్వినియోగం చేస్తే భవిష్యత్తు ప్రమాదాల పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యువత ఆలోచించి అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని సామాజిక వర్గాలు అభిప్రాయా పడుతున్నాయి.

## నాచేపల్లి లో వరి క్షేత్ర ప్రదర్శన

**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజా జ్యోతి :** మండలం లోని నాచేపల్లి గ్రామంలో కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం వరి క్షేత్ర ప్రదర్శన ను నిర్వహించారు. వరి పంటలో కలుపు మందు నివారణ పై అవగాహాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కోరమాండల్ కంపెనీ ప్రతినిధి ఆశోక్ మాట్లాడారు...ఈ సీజనల్ లో వరి సాగు చేస్తున్నరైతులు కలుపు మందు కోసం డెసిమేట్ ను వాడాలని సూచించారు. ఈ మందు కేవలం 140 గ్రాముల మందు ఎకరానికి సరిపోతుందన్నారు. వరి నాటిన వారం రోజులలో ఫెర్టిలైజర్ లేదా ఇసుక తో కలిపి చల్లుకోవాలని సూచించారు. దీని వలన కలుపు నివారణ తో పంట దిగుబడి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జోనల్ మేనేజర్ హుస్సేన్ బాషా, టెరిటరీ మేనేజర్ రవీందర్, కంపెనీ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# కటా ప్రదర్శనలో సంజీవ్ కుమార్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్

- ఘనంగా సత్కరించిన కమాండెంట్ పెద్దబాబు



**సత్తుపల్లి ఆగస్టు05(ప్రజా జ్యోతి)** 15వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్, బి. గంగారం, సత్తుపల్లికి చెందిన హెచ్‌సీ–828 బి. సంజీవ్ కుమార్ ఇటీవల జరిగిన తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్–2026లో విశిష్ట ప్రతిభ కనబరిచి బెటాలియన్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో, బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు ఘనంగా సత్కరించారు. కమాండెంట్ మాట్లాడుతూ, హెచ్‌సీ బి. సంజీవ్ కుమార్ 2026 ఏప్రిల్ 26న హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన "ది లార్జెస్ట్ కరాటే డిస్ప్లే" కార్యక్రమంలో నిరంతరాయంగా అరగంట పాటు కటా ప్రదర్శన చేసి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేట్ సాధించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.అదేవిధంగా, 2026 జూలై 23 నుండి 30 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీబీ ఇండోర్ స్టేడియంలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ ఛాంపియన్‌షిప్–2026లో తెలంగాణ పోలీస్ కరాటే జట్టుకు కోచ్‌గా వ్యవహరించి క్రీడాకారులను సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని, తద్వారా తెలంగాణ పోలీస్ శాఖతో పాటు 15వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌కు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు.కమాండెంట్ మాట్లాడుతూ "విధి నిర్వహణలోనే కాకుండా క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమైన విషయం. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధన ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని హెచ్‌సీ బి. సంజీవ్ కుమార్ నిరూపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు, 15వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలి యన్‌కు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ బి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఎస్ఐలు, ఆర్ యస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొని హెచ్‌సీ బి. సంజీవ్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తేజ నాయక్.



**కారేపల్లి, ఆగస్టు5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనుబంధం. అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై సింగరేణి మండల డిప్యూటీ తాసిల్దార్ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కమిటీ నాయకుడు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో వర్షాలు సకాలంలో కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు ప్రభుత్వ ప్రకటన లతో రాష్ట్ర రైతాంగం ఆరుదని పంటల సాగుకు సిద్ధపడ్డారని ఆయన అన్నారు. అక్కడక్కడ స్వల్ప జల్లులు పడటం జరుగుతున్నది, వేసిన పంట మొలకెత్తకుండా పోయినాయని అని ఆయన అన్నారు. పంటలు నష్టపడ్డ రైతాంగానికి అన్ని విధాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని.స్వల్ప కాలిక పంటలు విత్తనాలు ఎరువులు ఉచితంగా సకాలంలో క్షేత్రస్థాయిలో అందించాలని తేజ నాయక్ డిమాండ్ చేశారు. రైతుల రుణాలను పూర్తిగా ఒకేసారి మాపి చేయాలని, కొత్తగా వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలని, పంటల బీమా అమలు చేయాలి ,పశుగ్రాసం మంచినీటి సరఫరా గ్రామాలలో సమకూర్చాలి, పోడు సాగుకు అటవీ అధికారులు ఆటంకాలను తొలగించాలి , పోడుపట్టా భూముల్లో ట్రాక్టర్లతో భూమిని దున్నుకోవడానికి ప్రభుత్వము అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షులు పులగాని సత్తిరెడ్డి, అఖిల భారత డివిజన్ నాయకుడు వడ్డే వెంకటేశ్వర్లు,అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు రావుల నాగేశ్వరరావు, సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ సింగరేణి మండల నాయకుడు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 10 న జరిగే జైలుబరోను జయప్రదం చేయండి సిఐటియు పిలుపు



**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజా జ్యోతి:**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వ్యవసాయ మార్కెట్, సివిల్ సప్లై గోదాం, ఇతర ఫార్ బాయిల్డ్ రైస్ మిల్లల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులను కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఏళ్లుగా పోరాడి సాధించిన 8 గంటల పని స్థానంలో 12 గంటలకు పెంచారని, విద్యుత్ సవరణ బిల్లుల పేరుతో రైతులపై భారాలు మోపుతున్నారని, సిపిఐ(ఎం) ఇతర వామపక్షాల సహకారంతో యూపీఏ హయాంలో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి చివరకు పథకాన్ని తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దారతత్వం చేస్తుందని పెట్టుబడిదారులకు అనుకూలమైన చట్టాలను తీసుకొచ్చి పేదల పొట్టలు కొడుతుందన్నారు. పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోళ్లు తీసుకు రావడం బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగమేనన్నారు. ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు రంగాల్లోకి మార్చిందని ఆయన ధ్వజమెత్తారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని విబిజి రాంజీగా చట్టంగా పేరు మార్చిందన్నారు. విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జరిగే జైలుబరో కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని బిజెపి ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెరుకు శ్రీను, తిరపయ్య, చల్లగుండ్ల నాగయ్య, రవి, ఉపేందర్, ఆంజనేయులు, పాపయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు పట్టించాలి



**చింతకాని ఆగస్టు05 ప్రజాజ్యోతి :**పుట్టిన బిడ్డకు 2 సంవత్సరాలు పూర్తయ్యేవరకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు.చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం 2 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో సంధ్యారాణి మాట్లాడుతూ బిడ్డకు 6 నెలలు పూర్తయ్యే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని,ఏడవ నెల నుంచి తల్లిపాలతో పాటు పోషక విలువలు కలిగిన అదనపు ఆహారం అందించాలని సూచించారు.అంగన్వాడి కేంద్రం పరిధిలో తల్లిపాల ప్రాముఖ్యతతో రూపొందించిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వేలం పాటలు వాయిదా

- చైర్మన్ పట్టాభి, ఈవో వెంకటయ్య



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరి కాయ పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ వారి దేవస్థానం పరిధిలో దసరా పండగ సందర్భంగా నిర్వహించు జాతరలో వివిధ లైసెన్స్ హక్కుల బహిరంగ వేలం పాటలు బుధవారం రోజు ఉదయం 11 గంటలకు ఉసిరికాయలపల్లి గ్రామంలోని దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేళము నిర్వహించగా డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొంటకు ఎవరు ముందుకు రానందున పాటలు వాయిదా వేయడమైనదనీ ఆలయ ధర్మకర్త పర్సపట్టాభిరామారావు, ఈవో కె. వెంకటయ్యలు బుధవారం ఒక ప్రకటన తెలిపారు. తదుపరి వేలం తేదీని మరల తెలియజేయగలమనీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కొత్తలంక కైలాష్ శర్మ, సిబ్బంది పరస సాయి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం- చనిపోయిన కార్మికుడు కుటుంబానికి శాపం

**ప్రభుత్వ ఉత్తర్వులను పట్టించుకోని అధికారులు**

**చనిపోయిన కార్మికుడికి నివాళులు**

**సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు**

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం జీవిత బీమా సదుపాయం కల్పిస్తే ప్రీమియం చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యం వలన కార్మికుడు కుటుంబానికి శాపంగా మారిందని మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక భద్రతగా వర్తించే భీమా అందుకోలేకపోవటానికి కారుకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు కోరారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామపంచాయతీ నందు పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బలుసు పాటి ప్రసాదు మృతి చెందారు.మృతి చెందిన సమాచారం అందిన వెంటనే సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి మృతునికి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించే సౌకర్యం కల్పించిన ప్రభుత్వ ఉత్తర్వులను బేకాతర్ చేస్తూ ప్రీమియం చెల్లింపులో అధికారుల అసమర్థత వలన భీమా పాలసీ చెల్లించకపోవడంతో ఆర్థికంగా మృతుని కుటుంబం నష్టపోతుందని దీనికి ఏ అధికారి బాధ్యత వహిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే భీమా ప్రీమియం చెల్లింపులో నిర్లక్ష్యం వలన కార్మికుడి కుటుంబం వీధిన పడుతుందని కార్మికుడు కుటుంబాలకు రక్షణ కల్పించవలసిన అధికారులే నిర్ల క్ష్యం వహిస్తే నష్టపోతున్న ఆ కుటుంబానికి అధికారులు ఏ సమాధానం చెప్తారని ప్రశ్నించారు.నిర్లక్ష్యం వహించిన అధికారులు మృతి చెందిన కార్మికుడి కు టుంబానికి అండగా ఉండి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు దూదిగం బసవయ్య, పంచాయతీ కార్మికులు గం తాల నాగేశ్వరరావు, శ్రీను,రవీంద్ర, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అజేయ్ కుమార్ కేసులో యూత్ కాంగ్రెస్ నేతల కోర్టు హాజరు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నాటి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో విధ్వంస పరిపాలన చేస్తున్న ఖమ్మం జిల్లా మాజీ మంత్రి పూవ్వడ అజేయ్ కుమార్ క్యాంపు కార్యాలయం ఎదుట ప్రజాస్వామ్య పరిరక్షణకు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ నాటి అధికారం అడ్డు పెట్టుకొని యూత్ కాంగ్రెస్ శ్రేణులపై అక్రమ కేసులు నామోదు చేయించారని అన్నారు. మాజీ మంత్రి పూవ్వడ అజేయ్ కుమార్ నేడు సూక్తులు చెపుతున్నారు, కానీ నాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా కేసులు నమోదు చేయించే అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార పార్టీ చేసే తప్పు లను ప్రశ్నించడం తప్పు కాదు అని పేర్కొన్నారు. అజేయ్ కుమార్ గారి నిరంకుశ పాలనకు ఈ మా కేసు ఒక ఉదాహరణ అని అన్నారు.ఈ కేసులో యడ్లపల్లి సంతోష్ఎ 1, బానోత్ సైదేశ్వరరావు ఎ 2,బొల్లం మహేష్ఎ 3,జెర్రిపోతుల నాగ అంజనీ ఎ 4,దేవరకొండ రాజీవ్ గాంధీఎ 5, కొండూరి కిరణ్ ఎ 6,బానోత్ కోటేష్ నాయక్ ఎ 7,బోజెడ్ల,రాహుల్ ఎ 8 ఉన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంచుకోవాలి

- ఎంఈఓ, డి.జయరాజు



**కారేపల్లి ,ఆగస్టు 5 ,ప్రజా జ్యోతి:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి డీ. జయరాజు అన్నారు. చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) విద్యార్థులకు ఒక జత క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) దుగ్గిరాల జయరాజు, స్థానిక గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధాకు క్రీడా దుస్తులను అందించారు.ఈ సందర్భంగా ఎంఈవో దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతాయని పేర్కొన్నారు. చంద్రు ఫౌండేషన్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.స్థానిక సర్పంచ్ పూసం ఎలయ్య మాట్లాడుతూ, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న చంద్రు ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.చంద్రు ఫౌండేషన్ చైర్మన్ భూక్యా వీరన్న మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్య, క్రీడలు, ఆరోగ్యం వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవి, శంకర్, గేట్ కారేపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ఆనంద్, చంద్రు ఫౌండేషన్ సభ్యులు రవి, వినోద్, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# భూ సమస్యలు వంద శాతం పరిష్కారం సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే రీ సర్వే

- ప్రతీ రైతుకు హద్దులు పెట్టి..మ్యాఫ్ అందిస్తాం.
- సర్వే కు ప్రతీ రైతు తప్పకుండా రావాల్సిందే.
- కొంగర భూ రీసర్వే సభలో కలెక్టర్ దివాకర టి.ఎస్.





**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజా జ్యోతి:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ రీ సర్వే తో భూ సమస్యలు వంద శాతం పరిష్కారం అవుతుందని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.దివాకర టి.ఎస్.పేర్కొన్నారు. మండలం లోని కొంగర లో బుధవారం జరిగిన భూ భారతి... భూ సర్వే గ్రామ సభలో పాల్గొన్నారు. రైతుల నుంచి వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. సర్వే యెక్క ఉద్దేశ్యంను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాసు పుస్తకంలో భూమి ఉండి... క్షేత్ర స్థాయిలో భూమి లేకున్నా.... పట్టాదారు లో భూమి తక్కువ ఉండి....సాగు ఎక్కువగా ఉన్నా...ఈ సమస్యలను ఈ సర్వే తో పరిష్కారం అవుతుందన్నారు. ప్రతీ రైతు భూ రీ సర్వేలో పాల్గొనాలని సూచించారు. 24 గంటల ముందే నోటీసులు అంధిస్తారని తెలిపారు. కావునా ప్రతీ రైతు సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వే అనంతరం రైతులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చునన్నారు. 60 రోజలు అనంతరం భూ భారతిలో పెడతామన్నారు. వంద శాతం శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రైతుల మధ్య వివాదం ఉన్న భూముల పై క్షేత్ర స్ధాయిలో విచారణ నిర్వహించి డిస్పోజల్ కేటగిరి లో ఉంచుతామన్నారు. సర్వే మొత్తం ఆధునిక టెక్నాలజీ తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కొలతల ద్వారా ఎంత వస్తే అంత ఇక శాశ్వతం అన్నారు. అందుకే ప్రతీ రైతు ఖచ్చితంగా ఉండాలన్నారు. భూ భారతి లో నమోదు అనంతరం హద్దులు నిర్ణయించి...కొత్త పట్టాదారు పాసు పుస్తకంతో పాటు మ్యాఫింగ్ తో సహా అందిస్తామన్నారు. గ్రామాలలో ఉండే గెట్ల పంచాయతీ లు తొలిగిపోతాయన్నారు. సర్వే పకడ్బందీగా జరగాలి..రైతులంతా సర్వేలో పాల్గొనాలని సూచించారు. అభ్యంతరాలు ఉంటే తహశీల్దార్ కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. రైతులు సర్వేలో పాల్గొని వారి గెట్ల ను చూయించుకోవాలని సూచించారు. సర్వే అంతా బహిరంగంగానే జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి దాపరికాలు ఉండవన్నారు. ప్రతీ ఒక్కరికి న్యాయం జరగాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో బేతుపల్లి, కాకరవాయి లో సర్వే శర వేగంగా జరుగుతుందన్నారు. కొంగర కు త్వరలోనే 10 ప్రత్యేక బృందాల ద్వారా సర్వే ప్రారంభిస్తారన్నారు. అనంతరం బుద్ధారంలో నిర్మాణంలో గ్రామ సమాఖ్య భవనం ను పరిశీలించారు. మండలంలో నిర్మాణంలో ఉన్న 21 భవనాలను నెల లోపు పూర్తి చేయించాలని ఆదేశించారు. పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య. డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధర్రావు, సర్పంచ్ కృష్ణకుమారి, చిట్టూరి శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జున్రావు, ఈవూరి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సిపిఐ ప్రజా చైతన్య యాత్ర

- తల్లంపాడు హైవే జంక్షన్ వద్ద ప్రారంభం
- ప్రభుత్వ వైఫల్యాలు వివరించి జనచైతన్య మే లక్ష్యం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం నుంచి ప్రజా చైతన్య పాదయాత్రలను నిర్వహించనున్నారు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు హైవే జంక్షన్ వద్ద పాదయాత్రను సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ప్రారంభించనున్నారు. నేటి నుండి 13వ వరకు 20 మండలాల్లో ఈ పాదయాత్రలు నిర్వహించనున్నట్లు జిల్లా సమితి తెలిపింది కేంద్ర ప్రభుత్వం ప్రజలను విస్మరించి పాలను సాగిస్తున్నదని మోడీ పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ప్రజా చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. కార్పొరేట్ అనుకూల పాలనలో భాగంగా అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పథకాన్ని తీసుకువచ్చిందని దీని రద్దు కోసం సిపిఐ పోరాడుతుందన్నారు వి బి జి రామ్ జి స్తానే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని సురేష్ తెలిపారు వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్లకు అంటగట్టే ప్రయత్నం చేస్తుందని ఈ క్రమంలోనే ట్రంప్ తో ఒప్పందాలు వ్యవసాయ సబ్సిడీలు ఎత్తివేత పెట్టుబడికి తగిన విధంగా మద్దతు ధరలు ప్రకటించకపోవడం చేస్తున్నారని ఆయన ఆరోపించారు నూతన సాగు చట్టాల పేరుతో రైతులను భూమి నుంచి తరిమే ప్రయత్నం చేస్తున్నదని సురేష్ఆరోపించారు కార్మిక చట్టాలను రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా పనిగంటలను పెంచారని ఆయన తెలిపారు. దేశంలో ఆర్థిక పరిస్థితులు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయని పెరుగుతున్న ఆర్థిక అంతరాలు భవిష్యత్తులో ఓ సవాలుగా పరిణమించనున్నాయ న్నారు. వీటిని అన్నింటిని ప్రజలకు వివరించి చైతన్య పరిచేందుకు పాదయాత్రలు నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుందని ఈ విషయాన్ని సైతం ప్రజల్లోకి తీసుకు పోతామని సురేష్ స్పష్టం చేశారు రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు తదితర విషయాల్లో పూర్తి స్థాయి అమల్లో విఫలమైందని మరికొన్నింటి విషయంలో అడుగు కూడా ముందుకు పడలేదన్నారు.పాదయాత్రల ద్వారా చైతన్యం తీసుకువచ్చే క్రమంలో పలుచోట్ల సభలు నిర్వహించనున్నట్లు సురేష్ తెలిపారు ఖమ్మంలో ఈ నెల 13న జరిగే బహిరంగ సభతో పాదయాత్రలు ముగుస్తాయని సురేష్ తెలిపారు.

## బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిద్దాం

- ఆగస్టు 6 నుండి13 ప్రజా పోరుయాత్ర
- సెప్టెంబర్ 1 "ఛలో ఢిల్లీ"ని జయప్రదం చేయండి
- సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

**బోనకల్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలంతా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. బుధవారం మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఆగస్టు 6 నుంచి 13 వరకు నిర్వహించే ప్రజాపోరుయాత్ర, సెప్టెంబర్ 1న జరిగే "ఛలో ఢిల్లీ" కార్యక్రమాల ప్రచారంలో భాగంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు, ధరల నియంత్రణ వంటి హామీలు అమలు కాలేదని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ విధానాలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం, కార్మిక హక్కులను బలహీనపరచడం, తెలంగాణ విభజన హామీలను విస్మరించడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజాపోరుయాత్ర, "ఛలో ఢిల్లీ" కార్యక్రమాలను ప్రజలు, రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆకెన పవన్, కొంగర భాస్కరరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ భద్రత గురించి తెలుసుకోవాలి

- బోనకల్ కానిస్టేబుల్ రామచంద్ర
- సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- బోనకల్ ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ
- ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**బోనకల్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ బుధవారం సైబర్ నేరాల పైన విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ లింగమనేని నళిని శ్రీ అధ్యక్షత వహించారు. ఈ అవగాహన సదస్సు కు బోనకల్ పోలీస్ స్టేషన్ నుంచి కానిస్టేబుల్ రామచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లో ఇంటర్నెట్ సోషల్ మీడియా మన జీవితంలో విడదీయరానే భాగంగా మారాయని, వీటితో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి సైబర్ భద్రత గురించి తెలుసుకోవడం చాలా అవసరం అన్నారు. ఇంటర్నెట్ లేదా కంప్యూటర్ ద్వారా జరిగే మోసాలు నేరాలను సైబర్ నేరాలు అంటారు. సాధారణంగా జరిగే సైబర్ నేరాలు ఓటిపి, బ్యాంక్ వివరాలు అడిగి మోసం చేయడం, నకిలీ లింకుల పంపించి డబ్బులు దోచుకోవడం, సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్ చేయడం, ఫేక్ ప్రొఫైల్ సృష్టించి వేధించడం, ఆన్లైన్ గేమ్స్, పార్ట్ టైం ఉద్యోగుల పేరుతో మోసం చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అప్రమత్తంతో ఉండాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ లింగం నేని నళిని శ్రీ మాట్లాడుతూ... ఓటిపి, ఏటీఎం, పిన్, పాస్ వర్డ్ ఎవరికి చెప్పకూడదనీ, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, సోషల్ మీడియాలో ఆపరచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దనీ, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు ద్వారా వేధింపులు మోసాలు ఎదురైతే భయపడకుండా వెంటనే 1930 హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని తెలియజేశారు. మీరు ఎంత జాగ్రత్తగా ఉంటే సైబర్ నేరాలకు అంత దూరంగా ఉంటారన్నారు. మీ ఒక్క నిర్లక్ష్యం మీ కుటుంబానికి ఆర్థిక, మానసిక నష్టాన్ని కలిగించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురళి కృష్ణ ,యశోద, శాంతి ప్రియ, లైబ్రరీ యన్ మోహన్, యుడిసి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు

- జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య
- ఖమ్మం జిల్లాలో తొలి దశలో కేంద్ర ప్రభుత్వ నూతన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ అమలు
- ఫార్మర్ ఐడీ లేదా ఆధార్‌తో అన్ని వర్గాల రైతులకు ఎరువుల కొనుగోలు సౌకర్యం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ నూతన యాప్ ద్వారా నేటి (ఆగస్టు 6) నుంచి ఖమ్మం జిల్లాలో ఎరువుల విక్రయాలు నిర్వహించ నున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటివరకు అమలులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ అమలులోకి వస్తోందని, తొలి దశలో ఖమ్మం జిల్లాను ఈ నూతన వ్యవస్థకు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు.ఆగస్టు 6 నుంచి జిల్లాలోని అన్ని రీటైల్ ఎరువుల దుకాణాల్లో యూరియా,డి.ఎ.పి., పొటాష్‌తో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులను ఎఫ్.ఎఫ్.ఎస్.యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ యాప్ ద్వారా పట్టాదారు రైతులు, ఎన్‌డీఎస్ రైతులు,కౌలు రైతులు తమ ఫార్మర్ ఐడీ లేదా ఆధార్ నంబర్ ఆధారంగా ఎరువులను బుక్ చేసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు.జిల్లాలోని ఏ మండలంలోనైనా రైతులు తమకు అవసరమైన ఎరువులను కొనుగోలు చేసుకునే సౌకర్యం ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు.రైతులకు ఎరువుల బుకింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, క్లస్టర్ స్థాయి సిబ్బంది,ఎరువుల డీలర్లు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ఎరువుల బుకింగ్ లేదా కొనుగోలు సమయంలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారి లేదా జిల్లా వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అలాగే ఇప్పటివరకు అమలులో ఉన్న యూరియా యాప్ టోల్ ఫ్రీ నంబర్ 1800-123-7157 నూతన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ కు కూడా కొనసాగుతుందని,ఫిర్యాదులు లేదా సాంకేతిక సమస్యలు ఉంటే ఆ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేటి నుండి ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్

- ఎరువులన్నీ ఫెర్టిలైజర్ యాఫ్ తోనే అమ్మకాలు.
- పట్టాలు కాని రైతులకు ఎన్డీఎస్ క్రింద బుక్ చేసుకోవచ్చు. ఏడీఏ కరుణశ్రీ.



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** దేశ వ్యాప్తంగా ఒకే పాలసీ విధానంతో ఎరువుల క్రయ, విక్రయాలు జరగాలనే ఉద్దేశంతో కేంద్రం ప్రభుత్వం నూతనంగా ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర యాఫ్ నుతీసుక వచ్చిందని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. బుధవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని ఎరువుల దుకాణాలు, సోసైటీ సేల్ పాయింట్లను ఏడీఏ తనిఖీలు చేశారు. ఈసందర్భంగా రైతులనుద్దేశించి ఏడీఏ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయశాఖ రుపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాఫ్ ద్వారా యూరియా అమ్మకాలనుసాగిస్తుండగా దాని విస్మృత పరచాలని ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం దీనినిస్ఫూర్తిగా తీసుకోని దేశ వ్యాప్తంగా అమలు చేయటానికి నూతనంగా ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాఫ్ ను తీసుకవచ్చిందన్నారు. 6వ తేది నుండి అన్ని ఎరువులు ఆదే యాఫ్ ద్వారా అమ్మకాలు సాగుతాయన్నారు. రైతులు ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోని ఆధార్ కార్డు లేదా ఫార్మర్ ఐడీ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుందన్నారు. భూమి ఉండి పట్టా కాని వారు, కౌలు దారులు, నాన్ డిజిటల్ సిగ్నేషర(ఎన్డీఎస్) క్రింద పోన్ నెంబర్ తో లాగిన్ అవ్వాలన్నారు. యాప్ లోకి వెళ్లిన తర్వాత యాఫ్ లో ఉన్న రైతు భూమి వివరాలకు సంబంధించి పంట వివరాలు నమోదు చేయాల్సి ఉంటుదన్నారు. నాన్ డీఎస్ రైతులు భూమి సర్వే నెంబర్లు, భూ విస్తీరణం యాడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీని తర్వాత జీఎఫ్ఆర్ విధానంలో ఎరువులు నిర్ణయించటం జరుగుతుందన్నారు. దానికి మించి కావల్సినావారు ఎరువులమోతాదును పెంచుకోనికొనుగోలు చేయవచ్చన్నారు. దీని ద్వారా జనరేట్ అయిన బుకింగ్ ఐడి లేదా క్యూర్ ఆర్ కోడ్ తీసుకోని ఎరువుల దుకాణాలను సంప్రదించి కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఎరువు డీలర్లకు ప్రత్యేకంగా యాఫ్ లేదని పాయింట్ అఫ్ సేల్ (పీవోఎస్)మిషన్ లోనే క్యూఆర్ కోడ్ రీడర్, ఐడి నమోదు ఉంటుందని దాని ద్వారా రైతు వివరాలు బుక్ చేసుకున్న ఎరువులవివరాలు వస్తాయన్నారు. పీవోఎస్ లోనమోదు చేసిరైతులకు ఎరువులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. యాప్ పై అవగాహనకు వాలంటీర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. దీనిపై వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లకు శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోఐ ఐలయ్య, సోసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, ఏఈవో బీ.నరేష్. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బానోత్ రాంమ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుతోటకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్
- జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజ్
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజ్ అయ్యాయని, పోలింగ్ స్టేషన్ వారీగా డిజిటలైజేషన్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని చెప్పారు. ప్రత్యేక పరిశీలనలో జిల్లాలో 95, 740 మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినట్లు, 33,134 మంది మరణించినట్లు గుర్తించామని తెలిపారు. 42,814 మంది ఓటర్లు మ్యాపింగ్ పూర్తి కాలేదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమానికి భారత ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిందని తెలిపారు.ఆగస్టు 10, 2026 నాటికి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌తో పాటు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 19 క్రొత్త పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించనున్నట్లు తెలిపారు.కొత్త పోలింగ్ స్టేషన్లను వీలైనంత వరకు ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని,సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తామని, వాటిని అక్టోబర్ 15 నాటికి పరిష్కరించి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్‌డీసీ సదానందం,కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాలరావు,జి.సూర్య నారాయణ,బీ.ఆర్.ఎస్. ప్రతినిధులు ఎం.రమేష్, బి వేణుగోపాల్, సిపిఎం డి.తిరుపతి రావు, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, ఆప్, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- బిడ్డలకు మొదటి టీకా ముర్రు పాలే...
- మంగాపురం సర్పంచ్ ధీరావత్ అశోకరాణి.





**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో "అంగన్వాడీ కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి రెండు సంవత్సరాల పూర్తి అయ్యేవరకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని అంగన్వాడి ఎసిడిసి సూపర్వైజర్ పార్వతి సూచించారు.మండలం లోని మంగాపురం తండాలో సర్పంచ్ దిరావత్ అశోక రాణి కార్యక్రమం ను ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడారు... తల్లిపాల ఎంతో శ్రేష్టమైనవి ' అన్నారు. అంగన్వాడిలో అన్న ప్రసన్న కార్యక్రమం ను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు విద్యార్థులకు కలియు తిరిగారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని, అన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో, అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్యాం. అంగన్వాడీ టీచర్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వేపై అవగాహనకు గ్రామసభలు

- **తిరుమలాయపాలెం మండలంలోని ఏడు గ్రామాల్లో ఆగస్టు 6, 7 తేదీల్లో నిర్వహణ.**
- **రైతులు, భూ యజమానులు తప్పనిసరిగా హాజరుకావాలని తహసీల్దార్ పిలుపు..**

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి,ఆగస్టు 5:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఏడు రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియపై రైతులు, భూ యజమానులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తాసిల్దార్ లూథర్ విల్సన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు..తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం1923లోని సెక్షన్–5 ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ మేరకు రీ–సర్వే చేపడుతున్న నేపథ్యంలో ఈ గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆగస్టు 6న రాజారం గ్రామంలో ఉదయం 10గంటలకు, పైనంపల్లి గ్రామంలో ఉదయం 11గంటలకు, సోలిపురం గ్రామంలో మధ్యాహ్నం 12.30 గంటలకు, ముజాహిద్‌పురం గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. అలాగే ఆగస్టు 7న హస్నాబాద్ గ్రామంలో ఉదయం 10గంటలకు, లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఉదయం 11.30గంటలకు, రఘునాథపాలెం గ్రామంలో మధ్యాహ్నం 1 గంటకు గ్రామసభలు జరగనున్నాయని, ఈ రీ–సర్వే ప్రక్రియ, భూముల సరిహద్దుల నిర్ధారణ, రైతుల సందేహాల నివృత్తి తదితర అంశాలపై అధికారులు వివరాలు తెలియజేయనున్నారని పేర్కొన్నారు. సంబంధిత గ్రామాల రైతులు, భూ యజమానులు నిర్ణీత తేదీ, సమయానికి గ్రామసభలకు హాజరై రీ–సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## వేముల నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మండల సర్పంచులు



**చింతకాని, ఆగస్టు 5 ప్రజాజ్యోతి :** చింతకాని మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మండలంలోని పలువురు గ్రామ సర్పంచులు బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు, చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు,బొప్పారం గ్రామ సర్పంచ్ షేక్ రహిమతుల్లా, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, తమ్మినేనిపాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు, తిరుమలాపురం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు ఆసుపత్రికి వెళ్లి వేముల నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యులతో మాట్లాడి ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్న నాయకులు, నర్సయ్య త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వేముల నర్సయ్య త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని వారు ఆకాంక్షిస్తూ, భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

- **అవయవదానంతో మరో ముగ్గురికి ప్రాణం పోయనున్న మృతుడు సాయి**



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి చెందిన పాయం సాయి (20)ఈ నెల రెండో తేదీన ఎర్రబోడు గ్రామం మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ తో బుధవారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.బ్రెయిన్ డెడ్ తో మృతి చెందడం వల్ల యువకుడైన సాయిని చిరంజీవిగా చూడాలని తపనతో మృతుడి అవయవాలను మరో ముగ్గురికి దానం చేసేందుకు హైదరాబాదులోని స్టార్, ఉస్మానియా, యశోద ఆసుపత్రులకు దానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో విద్యార్థుల ఆత్మహత్యలు సిగ్గుచేటు

- **బుర్ర ఉపేంద్ర సాహు, బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు**





**ఖమ్మం ప్రతినిధి(ప్రజా జ్యోతి) ఆగస్టు: 5:** ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనా అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఆత్మహత్యలకు, ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం సిగ్గుచేటని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహూ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం కారణంగా ఉద్యోగాలు రావని బాధతో తీవ్ర మనస్థాపానికి గురై ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు కుమార్ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని అన్నారు. ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వేణుని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర సాహు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా అనేకమంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజాపాలనని చెప్పుకుంటూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని విద్యార్థులను మోసం చేసింది అన్నారు.ఓ పక్క విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ మరోపక్క నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తీసుకువచ్చింది అన్నారు. ఖమ్మంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వేణుకి ప్రభుత్వమే చికిత్స ఇప్పించాల్సింది పోయి వేణు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వేణుకి మద్దతుగా అనేక రాజకీయ పార్టీలు వస్తున్నాయని తెలుసుకున్న జిల్లాలోని మంత్రులు డిశ్చార్జ్ చేయవలసిందిగా హాస్పిటల్ యాజమాన్యాన్ని బెదిరించటం దారుణం అన్నారు.నిరుద్యోగుల పట్ల జిల్లా మంత్రులు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ హైడ్రా మీదున్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు మీద నిరుద్యోగుల జీవితాల మీద లేకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పక్షాన విద్యార్థులకు మద్దతుగా బహుజన్ సమాజ్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ చెరుకుపల్లి నాగేశ్వరావు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు సీనియర్ నాయకులు పల్లె పోగు విజయకుమార్ మట్టే నాగేశ్వరరావు దారెల్లి రమేష్ నల్లగట్టు శంకర్ వెన్నబోయిన రమేష్ ఏడుకొండలు, దాసరి రాజశేఖర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## PSR ట్రస్ట్ ఆర్థిక సాయం



**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజా జ్యోతి:** మండలం లో ఇటీవల మరణించిన పలు కుటుంబాల వారికి PSR ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి ఆర్థిక సాయంఅందించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేదల మనిషని వారి కష్టాల్లో ఆయన పాలు పంచుకుంటారన్నారు.ఒక వైపు నియోజకవర్గాన్ని ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తూనే మరోవైపు PSR ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలను ఆదుకుంటున్నారని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,,నల్లాని మల్లిఖార్జున్ , సీతా నాయక్, గోబ్రియా నాయక్, తేజావత్ కోటేశ్వరావు ,ఆయాగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిర్విఘ్నంగా కొనసాగాలి

- **16వ వార్డు కౌన్సిలర్ నాగేశ్వరరావు**



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథక స్కీం దృష్టినందుంచుకొని 200 విద్యార్థినులకు 200ల స్టైన లెస్టీల్ గ్లాస్సెస్ లను మధిర మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు (బాబు ) బహుకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన బ్రేక్ఫాస్ట్ నిరంతరం కొనసాగాలని ఆయన కోరారు ఈ వితరణ కార్యక్రమంలో పాఠశాల గౌరవ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునులు ఎన్ హైమావతి, ఎస్ వివేక,ఎంజివి ప్రసన్న, స్వరూప,విజయ్ కుమార్, స్టాఫ్ శ్రీధరరెడ్డి పట్టణ ప్రముఖులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం సట్టు వెంకటేశ్వరులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు విద్యార్థులు ఆహుతు లందరికి ప్రత్యేకించి ఉపకారి కౌన్సిలర్ నాగేశ్వరరావుకు సంతోషం తో కృతజ్ఞతలు తెలియజేసారు సీఎం బ్రేక్ ఫ్డాస్ట్ పథకం నిర్వి ఘునంగా ప్రభుత్వం కొనసాగించాలని కోరారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **మోసపూరిత లింకులు, ఓటీపీలు పంచుకోవద్దు**
- **ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి**






**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజా జ్యోతి:** సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని నెలకొండపల్లి ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం,ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.....ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంకు అధికారులు, కొరియర్ సంస్థల ప్రతినిధులు లేదా పోలీసుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీలు, బ్యాంకు వివరాలు సేకరించి ఖాతాల్లోని నగదును కాజేస్తున్న సంఘటనలు పెరుగుతున్నాయని అన్నారు. అలాగే ఉద్యోగాలు, ఆన్‌లైన్ పెట్టుబడులు, బహుమతులు వచ్చాయని నమ్మించి నకిలీ లింకులు పంపించి డబ్బులు మోసం చేసే ఘటనలు కూడా అధికమవుతున్నాయని తెలిపారు. తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని, ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు వివరాలను ఎవరికీ చెప్పవద్దని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు వస్తే వెంటనే స్పందించకుండా సంబంధిత బ్యాంకు లేదా అధికారులను సంప్రదించాలని చెప్పారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయడం లేదా అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగించకపోవడం, మైనర్లకు వాహనాలు ఇవ్వకపోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

# క్రమశిక్షణతోనే విజయ శిఖరాలు

- నేలకొండపల్లి గురుకులానికి నూతన సారథిగా గోరింట్ల విజయ కుమారి
- విద్యార్థినులను క్రమ శిక్షణతో కూడిన వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేస్తామన్న నూతన ప్రిన్సిపాల్



**ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి)నేలకొండపల్లి, ఆగస్టు 5:** విద్యార్థినుల జీవితాలను క్రమశిక్షణ, విలువలు, విజ్ఞానంతో సమాజానికి ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నేలకొండపల్లి గురుకుల పాఠశాల, కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా గోరింట్ల విజయకుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె రాకతో గురుకులంలో నూతన ఉత్సాహం, ఆశావహ వాతావరణం నెలకొంది. గత రెండేళ్లుగా అడవిమల్లెల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సమర్థవంతంగా సేవలందించిన గోరింట్ల విజయకుమారి, సాధారణ బదిలీల్లో భాగంగా నేలకొండపల్లి గురుకుల పాఠశాల, కళాశాలకు బదిలీపై వచ్చారు. ఆమెకు ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రుల ప్రతినిధులు హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు.ఇదిలా ఉండగా, గత ఏడాది కాలంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా గంధసిరి శ్రీలత ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారు. గురుకులంలో విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా, విద్యార్థినులు క్రమశిక్షణతో ఎదిగేలా, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులతో సమన్వయం సాధిస్తూ కళాశాల నిర్వహణను విజయవంతంగా ముందుకు నడిపించారు. ఆమె సేవలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ప్రిన్సిపాల్ గోరింట్ల విజయకుమారి మాట్లాడుతూ... "గురుకుల విద్య అనేది కేవలం పాఠ్యాంశాల బోధన మాత్రమే కాదు... విద్యార్థినుల్లో క్రమశిక్షణ, సంస్కారం, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించే జీవన విధానం అన్నారు. ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి చేరేలా, ఉన్నత విద్యను అభ్యసించేలా తీర్చిదిద్దడమే నా బాధ్యత" అని అన్నారు.ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులతో సమష్టిగా పనిచేస్తూ ప్రతి విద్యార్థినిలోని ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తామని, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి ఉత్తమ ఫలితాలు సాధించే గురుకులంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.రెగ్యులర్ ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టడంతో గురుకుల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. నూతన ప్రిన్సిపాల్ ను పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గంధసిరి శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ జె. దుర్గ, స్కూల్ చైర్మన్ తంగిరాల నరసింహారావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు గోపి ఉపేందర్, పెద్దపాక సైదులు, బొడ్డు నాగరాజు, బాబు, జర్నలిస్ట్ దుబ్బాకుల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొని నూతన ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బురదమయమైన రహదారిపై వెట్ మిక్స్‌తో మరమ్మతులు



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట 3వ వార్డు లో వర్షాల కారణంగా బురదమయంగా మారిన రహదారిపై స్థానిక ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రత్యేక చొరవ తీసుకున్నారు.చైర్ పర్సన్ ఆదేశాలు, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ సూచనల మేరకు, 3వ వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు ఆధ్వర్యంలో రహదారిపై వెట్ మిక్స్ వేసి చదును చేసే పనులు చేపట్టడం జరిగింది.ఈ పనులతో రహదారి ప్రయాణానికి అనుకూలంగా మారడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించి రహదారిని వినియోగానికి అనువుగా తీర్చిదిద్దినందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత కి, కమిషనర్ సామ్యూల్ పాల్ కి, వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## క్రియేటివ్ కార్నర్ ని ప్రారంభించిన హెచ్‌ఎం జంగ గురునాథరెడ్డి




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బనిగండ్లపాడు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో బుధవారం విద్యార్థుల్లో సృజనాత్మకత సైన్సు, మ్యాథ్స్ లాంగ్వేజ్ లలో స్టూడెంట్స్ లో ఉన్న టాలెంట్ ని వెలికి తీసే విధంగా పాఠశాలలో క్రియేటివ్ కార్నర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం లో రెండు సార్లు క్రియేటివ్ కార్నర్ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా ప్రాజెక్టులను ప్రదర్శిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్ప, శివకుమార్, సాంబయ్య, స్వాతి,లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

- విద్యారంగ సమస్యల సాధనకు పోరాడుదాం
- యుటిఎఫ్ పూర్వ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు




**మధిర ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లక్ష్యంగా పనిచేస్తూనే విద్యరంగ సమస్యల సాధనకు ఉపాధ్యాయులు కలసికట్టుగా పోరాడాలని పూర్వ శాసన మండలి సభ్యులు కే.ఎస్. లక్ష్మణరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు ల ఆధ్వర్యంలో బుధవారంస్థానిక ప్రాంతీయ కార్యాలయం మధిర లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యుటిఎఫ్ కార్యకర్తలుగా మనందరిపై ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరిట్ విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ సాధన కై మెటీరియల్ అందించటం, ప్రత్యేక తరగతులు నిర్వహించటం చేస్తున్న ఈ ప్రాంత ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక మంచి నాయకుడిగా రాణిస్తాడన్నారు. బడుగు బలహీన వర్గాల పాఠశాలలుగా మారిన నేటి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రాష్ట్ర విభజన అనంతరం రెండు తెలుగు రాష్ట్రాలలోన ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడంలో ఇరు ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. సిపిఎస్ రద్దు, పిఆర్సి నివేదిక అమలు, డి ఏ, పెండింగ్ బిల్లుల విడుదల తదితర సమస్యల సాధనకు పోరాటాలే మార్గమన్నారు. ఈ సమావేశంలో మధిర మండల ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్, కు ఏ వినోద రావు , అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ వీరయ్య, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి మహమ్మద్ రఫీ బి. చెన్నయ్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, లంకా. నాగేశ్వరరావు, డి. మహేంద్ర కుమార్, గోపీచంద్, జీవన్, కాజా మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో బనిగండ్లపాడు గ్రామంలో పి.హెచ్.సి.హాస్పిటల్ నందు తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ టి సరిత మాట్లాడుతూ తల్లిపాలు అవగాహన మరియు గురించి క్లుప్తంగా పిల్లల తల్లికి తెలియపరిచారు అనంతరం ర్యాలీగా నిర్వహించడం జరిగింది అనంతరం తల్లులకు బ్రెడ్ ప్యాకెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా ఎసిడిటీవో కృష్ణశ్రీ మాట్లాడుతూ తల్లిపాలు అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఆరు నెలల వరకు పట్టించాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్ ప్రశాంత్ కుమార్ పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి గోపాల్ రెడ్డి సిహెచ్ఓ కాంతమ్మ పీహెచ్ఎన్ పద్మ ఆస్పత్రి స్టాప్ ఆశ వర్క్ అంగన్వాడీ టీచర్స్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ అభివృద్ధికి తల్లిపాలే జీవనాధారం సూపర్వైజర్ రజిని



**సత్తుపల్లి ఆగస్టు05(ప్రజా జ్యోతి )**బిడ్డ అభివృద్ధికి తల్లిపాలే జీవనాధారం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా 18 వార్డులో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని టీచర్ పానేం రాణి విస్తృతంగా ప్రచారం చేశారు. ఫ్లెక్సీలు , చార్టులతో తల్లిపాలు గురించి ర్యాలీ తీసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిపాల అవగాహన కార్యక్రమాన్ని ముగ్గుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు ,తల్లి పాలు విశిష్టత కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో సకల పోషకాలు ఉన్నాయని,తల్లి పాలు అమృతంతో సమానమని, పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు పాలు అందించి, అనంతరం వేరే ఆహారాన్ని అందించాలని అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణీలు ,ఆయాలు ఉన్నారు.

## అల్పాహారం నాణ్యతను పరిశీలించిన బండారు నరసింహారావు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రాజుల దేవరపాడు పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం గత నెలలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అల్పాహార పథకం ను ఇటీవల, పాఠశాల లో కొత్త గా ప్రారంభించిన ప్రీ–ప్రైమరీ తరగతిని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సంయుక్తంగా బుధవారం పరిశీలించి, అల్పాహారం నాణ్యత ఎలా వుంది అందరికీ సమృద్ధిగా అందుతుందా లేదా మరియు , ప్రీ ప్రైమరీ పిల్లలు హాజరశాతం ఎలా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుపాక బాబురావుని అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి అల్పాహారన్నీ భుజించారుఈ కార్యక్రమం లో సర్పంచ్ పాశం అనూష మండల విద్యాశాఖ అధికారి బి,మురళి మోహన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి శ్యామ్ బాబు ఉపాధ్యాయుల పి నాగమణి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజలి గ్రామ పెద్దలు రవి ,ప్రీ ప్రైమరీ టీచర్స్ వెంకట్రావమ్మ నందిని అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి సిఆర్పి లింగయ్య మధ్యాహ్న భోజన సిబ్బంది భవాని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

